కథానిక:

ఆర్టిగాలరీ

రచన: కోటంరాజు జనార్దనరావు బి యస్ సి

ఏకైక పుత్రుణ్ణి అవడంవలన, ఎలిమెంటరీ స్కూలులో చదువుతున్న రోజుల్లో, బాగా గారాబంగా పెరుగుతూ వచ్చేవాణ్ణి. కాని గారాబం వృతిమించినప్పుడు, మా అమ్మచేత దెబ్బలుకూడా అడపాతడపా తింటూవుండవలసి వస్తూండేది. పోను పోను నేను దెబ్బలుతినడం ఒక దినకృత్యం క్రింద మారిపోయింది. కాని ప్రతియేడూ తప్పకుండా ప్యాసు అవుతూండటం వలన మా నాన్నగారికి తాతయ్యగారికి నేనంటే అమితమైన ప్రేమ, అభిమానం వుండేది. కాని యింటిగ్గారాలు గనుక వారిపోయటంవలన ప్యాసవుతూండేవాడిని అప్పట్లో మావాళ్ళు గ్రహించలేదనుకుంటాను గానిమీదటనన్నూ మా అమ్మగారు కొడ్తూంటే, మా నాన్నగారు తాతయ్యగారు, మా అమ్మను మా తృప్రేమలేనిదానిగా భావిస్తూండేవారు. కాని కొద్దో గొప్పో చదువుకున్న మా అమ్మను ఎవరూ ఏమీ అనలేకపోయేవారు. పోనీ కాకపోతే మా నాన్నగారు, నేను స్కూలునుంచి వచ్చి మారాం ప్రారంభించనపోయే సరికల్లా, ఆఫీసు కెళ్ళడానికి బండిరావడం వలన, మా అమ్మ నామీద చూపే దౌర్జన్యం చూడడానికి అదివారాలు, సెలవు దినాల్లో తప్ప అవకాశం వుండేదికాదు. కాని రిటైరు అయిన మా తాతయ్యగారు, ఎప్పుడూ ఇంటోనే హరినామస్మరణ చేస్తూ కాలక్షేపం చేస్తూండటంవలన, నా యీ అవస్థ అంతా చూస్తూండేవారు. చూసూచూస్తూ వంశాంకురం అయిన నన్ను ఆవిధంగా బాధిస్తూంటే చూడలేకపోయేవారు. ఆయన ముసలిమీద దయం ఎక్కువగా నొచ్చుకొనేది. దానితో కొడలిమీద గుప్తమయిన కోపం నామీద ఆనురాగంగా అధికమవుతూ వుండేది ఇ తరుపూర్వం చెప్పినట్లు కోడలిని ఏమీ అనలేక, దెబ్బలు పడపోయే సరికి, తనగదిలోకి నన్ను తీసుకొని వెళ్ళి తలుపులు వేసేస్తూండేవారు

బైట బాహాటంగా తిరిగే పక్షిని, పంజరంలో పెడితే ఎట్లా తన్నుకుంటుందో, అట్లాగే బైట గల్లంతుచేస్తూ చిలిపిగా తిరిగేశేన, ఆ గదినంతా తీంతారు చేస్తూండేవాడిని. నా మీద మా తాతగారి అభిమానం, వాత్సల్యం, నేను బాగా పనికట్టడంవలన, ఆయన నన్ను ఏమీచేయరని నాకు పూర్తిధైర్యం. దాన్లో యింకా విచ్చలవిడిగా ఆయన దగ్గర గల్లంతు చేస్తూండేవాడిని. మా తాతగారికి యిది కొంతవరకు ముచ్చట కలించినప్పటికి, కొంత విసుగు కలిగించేది అయినా నాలో నుంచిమార్పును కోరాలని, నా ఆలోచనలను ఇంకొకవైపుకు అరికట్టడానికి ప్రయత్నిస్తూండేవారు

ఒక్కొక్కనాడు మా తాతయ్యగారు నాతోనే నాలో పెంకితనం ఉదయించేసరికి అప్పుడు మా అమ్మ నన్ను చక చకా లాక్కొనివెళ్ళి, తాతగారి గదిలో బంధించి వెళ్ళిపోయేది, అవసరమయితే రెండు అంటించి వెక్కి వెక్కి ఏడుస్తూ తలుపు తోయ ప్రయత్నించేవాడిని. కాని నా ప్రయత్నం లాభించేదికాదు, ఎంగుకంటే ఒయట మా అమ్మ గొళ్ళెంపెట్టి వెళ్లేది కనుక ఇటుచూస్తే మా తాతగారు పద్మాసనం వేసుకొని, కళ్ళుమూసుకొని ధ్యానం చేసుకుంటూ వుండేవారు, నా గొడవ ఏం పట్టనట్లు. కోపంవచ్చి, గాలికి నిమ్మదిగా ఎగరతున్న పిలకను లాగుదామని పించేది దగ్గరకు వెళ్లేవాడిని కాని ఎదురుగుండావున్న విగ్రహాలు, ఫోటోలు నన్ను మందలించి నట్లనిపించి, భయంతో ఓ మూల నిమ్మదిగా ఏడుస్తూ కూర్చునేవాడిని. సాధారణంగా నేను వచ్చేసరికి మా తాతగారు లేచి నన్ను చేరదీసేవారు. కాని అప్పుడప్పుడు ఆలస్యం అయ్యేది సమాధిలోంచి లేచేసరికి అసలు మా తాతగారు సన్నసించి అడవులలోకి వెళ్ళిపోయేవారే, కాని ఆస్థి తనచేరన చాల వుండటంవలన వెళ్ళలేక పోయేవారు పాపం!

ధ్యాన నిష్ఠనుంచి లేచినతరువాత నను ఒళ్లోకి తీసుకొని బుజ్జగిస్తూ "నాయనా! గల్లంతు చేయకూడదు. చూచావా వాళ్ళకు కోపంవస్తుంది" అని ఎదురుగుండా గోడలమీద వున్న ఫోటోలను చూపించేవారు అప్పట్లో నాకు, ఆ ఫోటోలలోని వారు నలటి బూచివాళ్ళక్రింద కనపడేవారు 'పాపం! వాళ్ళు బూచివాళ్ళు కాదనీ పాండురంగడు, వంకటేశ్వరస్వామి మొదలైన నీలమేఘ శ్యాములనీ, వాళ్ళ వాళ్ళ చరిత్రలను, మహాత్మ్యములను తెలియబరస్తూ, వాళ్ళను స్మరిస్తే మనకు అన్నీ లభిస్తాయనీ, పుణ్యం వస్తుందనీ మా తాతగారు నా చిన్నబుర్రకు అర్థం అయ్యేటట్లు చెప్తూండేవారు. అప్పట్లో అవేమీ నాకు బుర్రకు ఎక్కేవికావు కాని వాళ్ళను మనసార స్మరిస్తే, 'మనకు కావలసినవన్నీ లభిస్తాయి' అన్న ముక్క మాత్రం నాకు బాగానచ్చేది మా తాతగారు లేనప్పుడు, ఆ గదిలోకి వెళ్ళి తాతగారిమందిరి కూర్చుని, కళ్ళు మూసుకొని 'నాకు చాకలెట్లుకావాలి ప్రక్కయింటి రామంకు వున్న చక్కగుర్రంలాంటి గుర్రంకావాలి' అని కోరుకుంటూ వుండేవాడిని నేను కోరుకున్నవి వెంటనే లభించకపోయినా, ముత్తంయోద నాకు ఆ చాకలెట్లు, చక్క గుర్రంవగైరా వగైరాలు లభిస్తూండేవి.

పోను పోను పెద్దవాణ్ణి అవుతున్నకొద్దీ ఆ ఫోటోల లోనివారు దేవుళ్ళని, వారిని కేవలం చాకలెట్లు వగైరాలే మనం కోరవలసినవి కావని ఇంకా, ఇహము, పరము లాంటి పెద్దపెద్ద విషయాలు మనం కోరవలయునని తెలుసుకున్నాను. ఇప్పటికి నాకు అలభ్యమైన విషయం లభ్యంకావలంటే ఆ గదిలోకివెళ్ళి ఆ ఫోటోలవంక సూన్య దృష్టులతో చూస్తూ, నాకు కావలసిన విషయాన్ని మనస్సులో కోరుకుంటూ వుంటాను.

నేను హైస్కూలు క్లాసులలోకి వచ్చాను. కాస్త, మా నాన్నగారు చేతి కర్రను వుపయోగించవలసిన కయస్సులోకి వచ్చారు. అవసరానికన్నా ఎక్కువకాలైన చేతికర్ర లుండటంవలన, కొంతపోకుకు, కొంత అవసరానికి, చేతికర్రను మా నాన్నగారు వుపయోగిస్తూండే వారు అనుకునేవాడిని నేను

ఈ చేతికర్రతోపాటు, మా నాన్నగారికి కొంతదూరం, భీమరు అలవాటు వచ్చాయి దానితో తన జీవితక్రమంలోని పూర్వపు అలవాటు క్రమక్రమంగా మార్చుకొనవలసి వచ్చింది దానికితోడు, ఈ ప్రపంచంలో మానవుడు కృషిచేసి సాధించలేనిది ఇంటూలే నే తత్వంగల మనిషికాబట్టి తమ తమ ఆశయాలను, మోక్ష సాధనాలను సాధించిన వ్యక్తులను తమ ఆదర్శనీయులుగా పెట్టుకున్నారు. మా నాన్నగారు, ఆయనకు ప్రత్యేకించి వున్న గదిలో యింటికుపూర్వం రాధాకృష్ణులు, రతీమన్మథుల ఫోటోలు తీసివేసి, ఆదర్శపురుషులైన రామకృష్ణ, వివేకానంద, అరవింద, రమణ మహర్షి, వగైరాల ఫోటోలను రకరకాల సైజులలో గోడలకు తగిలించడం ప్రారంభించారు. విశ్రాంతిసమయాలో ఆయా పురుషులు ఉద్ఘాటించిన Literature అంతా చదువుకూ వుండేవారు. తోట ఆరాధకులు యింకా ఏమైనా పుస్తకాలు రికమెండు చేస్తే వెంటనే పోస్టులో తెప్పించేవారు తరువాతి తరువాత యోగాభ్యాసం కూడ అలవాటు చేసుకోవడం ప్రారంభించారు

మన హైందవ సాంప్రదాయం ప్రకారం, ప్రతివాడూ తన జీవితంలో ముక్తి పొందడానికి, ఆయాఆశ్రమాలలోని కర్తవ్యాన్ని నెరవేర్చి గాని వెళ్ళడానికి వీలు లేదు. అది సాంప్రదాయ సిద్ధం అందుకని గృహస్థాశ్రమంలో వున్న మా నాన్నగారు ఆ ఆశ్రమ నియమాలనన్నిటినీ పాటిస్తూ వుండేవారు దాంతో మా యింట్లో అతిథి, అభ్యాగతులను ఆదరించడం అధికం అయిపోయింది. ఆరోజుల్లో మా యింటికి కొందరు మహాత్ములైన పరివ్రాజకులు బిక్షకువస్తూండేవారు అది మా నాన్నగారికి ఎంతో ఆనందాన్ని కలిగించినా, నాకు మాత్రం దుంపతెగుకూవుండేది. ఎందుకంటే ఎన్నడూ పాటించని ఆచారాలను నేను ఆ నాడు విధిగా పాటించవలసి వస్తూండేది.

తృప్తి, శాంతము, ఇహము, పరము మొదలైన పెద్దపెద్ద మాటలు మాయింట్లో ఆచరణలోకి రావడం మొదలుపెట్టాయి పూర్వం మందిరి దుంపకూరలు వరుగులాలు పోయి, ఆకుకూరలు అవతరించడం ప్రారంభించాయి. ఏమిటో మా గృహం నిశ్శబ్దంగానూ, నిర్మాణుష్యం గా నూ వున్నట్లనిపించేది ఆ రోజుల్లో ఒక్కమాటలో చెప్పాలంటే మా గృహం ఒకమఠాన్ని ఆశ్రమం క్రింద మారిపోయిందని చెప్పవచ్చు!

* * *

ఇటువంటి శిక్షణీయమైన, భక్తిపూరితమైన గృహంలో పెరిగినప్పటికి నాజీవిత క్రమం ఎందుకనో మారింది. మా నాన్నగారు దానికి కారణం స్నేహితులేనని యిప్పటికి అంటు నే వుంటారు. నేను 'కాదు. అది నా స్వబుద్ధి నబంగారం మంచిదయితే కంసాలిని అనవలసిన పనే లేదని' నా స్నేహితులను సమర్థించుకునేందుకు ప్రయత్నిస్తూండేవాడిని. అయినప్పటికి, స్వయం సిద్ధమైన నా ఆచార వ్యవహారాలు నా తల్లిదండ్రులకు పూర్తిగా నచ్చలేదు మా యీ ఘర్షణను యితరులు అపార్థం చేసుకుంటూ వుండేవారు. నిజానికి అదేమీ లేదు నేనేమంత ఘోరమైన నేరం చేయలేదు. కాని ఒక నటకుడిను అయ్యాను. ఒక సంసారిని, నాటకరంగంమీద కాలుపెట్టడం తీరని అపచారంగా భావించారు మావాళ్ళందరూ

లా ప్యాసయినప్పటికి, ప్రాక్టీసుమీద ఆశిలాషేక, మా వూళ్ళో చిగుళకున్న స్నేహితులం కొంతమందికలిసి Cultural Acadamy అనే నాటకం కంపెనీ ప్రారంభించి వూరూరి నాటకాలు వేస్తూ జీవితాన్ని గడపుతున్నాం ఆ కంపెనీలో అదేవిధంగా గమ్మత్తు అందరం లాంటివి వాళ్ళమే. మేము ఒకగుంపు ఒక రోజుల్లో మా కాలేజీ ప్రొఫెసరుగారు అంటూండేవారు "లాయరుకు, యాక్టరుకు ఓ అవినాభావ సంబంధం వుందని" అని అక్షరాల నిజమయినాయి మా జీవితయాత్రలో.

నాటకరంగంమీద అభిమానం, సినిమా రంగంమీద ఆశయం వుండటంవలన, నాకు ప్రత్యేకించి ఏర్పాటయినగది గోడలమీద సినిమా తారల ఫోటోలు వరుసగా వుంటూ వచ్చేవి. చిఱునవ్వునవ్వుతూ కురిడ్, చకచకా నడుస్తున్నట్లు లీలా చిట్నిస్; కోపంతో చూస్తున్నట్లు దుర్గా ఖోటే, వటవృక్ష ఛాయల్లో జయశ్రీ, పైగా కొంతమంది హాలీవుడ్ నటీమణులు—ఒక దానిప్రక్కన ఒకటి వీలయినంతవరకు ఒకే సైజులో, త్రివర్ణ రంగులో వేలిపారని చెప్పవచ్చు. అప్పుడప్పుడు నాకు అనుమానం వచ్చేది. ఆరె! నేను నటకుణ్ణి అయినప్పుడు ఏపృథ్వీరాజ్, మోతీలాల్, చార్లెస్ బోయర్, వాల్టర్ పిజ్జిగా న్ బొమ్మ లుండాలికదా! అనిపించి పోయి ఈ నటీమణుల ఫోటోలు ఎంగుకూ అని—వాళ్ళ పొరబాటునన్నా స్త్రీపాత్రధారిగా వేస్తారేమో అని ఎంగుకూ పనికిరావు బాబూపుకేళులు. ఆలోచించి అది ప్రకృతి ధర్మమని సమాధాన పరుచుకునే వాణ్ణి

నాలాంటి దేవతారాధన, మా నాన్నగారికి నచ్చేదికాదు ఇప్పుడు మా నాన్నగారు రిటైరు అయ్యారు నేనూ నాటకరంగంమీద భాగ డబ్బు గణిస్తున్నాను గెజెటెడు ఆఫీసరుగా రిటైరుఅయిన మా నాన్నగారికి, తెలుపుత్రుడు నాటకాలవాడు అనటం సుతరాంగా యిష్టంలేదు. నాకు సిగ్గుకలగాలని, అందరిముందు నన్ను ఆక్షేపిస్తూండేవారు కనీసం మానమర్యాదలు వున్న కనిలో యింటికుపూర్వం రాధాకృష్ణులు, రతీమన్మథులు వున్న ఫోటోలు తీసివేసి, ఆదర్శపురుషులైన రామకృష్ణ, వివేకానంద, అరవింద, రమణ మహర్షి, వగైరాల ఫోటోలను రకరకాల కొద్దీ యింకా యింకా చూడాలని ఎలా కోరుతామో, అలాగే ఒకసారి ఆరంగంలోకి కాలుపెట్టేసరికి యింకా యింకా అల్లుకుపోవాలని వుబలాటం కలుగుతుంది. దానిమీదట, చివరకు నా భార్యకుకూడ యిష్టం లేకపోయినా, ఆరంగాన్ని వదలలేక పోయాను.

పూర్వంమందిరి భజన కీర్తనలకు వృతిగా మృదంగం, హార్మోనియం పోయి, నాటకం పాటలకు తాళంగా తబలా, క్లారినట్, నీన రావడంతో, కొంతసందడి ప్రారంభమయింది. ఈ వాతావరణంనుంచి కొంతకాలం దూరంగా వుందామని, గుంటూరులో వ్యాపారంచేస్తూ సుఖంగా కాలక్షేపం చేస్తున్న అల్లుడుదగ్గరకు వెళ్ళారు మా నాన్నగారు.

ఈ యింటిని 'సనేమిరా' వదలివెళ్ళనని పట్టుదలతో ఈ వూరిలోనే వుద్యోగంచేసి, ఈ వూరిలోనే రిటైరు అయిన మా నాన్నగారికి కష్టంగలిగినా, పరాయి వూరు పంపానే అని చాల బాధపడ్డాను ఏమిటో నా మనస్సు కలవరపడి, ఏదో కోరుతున్నటు అనిపించింది నిశ్శబ్దంగా, బాజు పరువులమీద ఆయా దేవుళ్ళు నిద్రపోతున్నటనిపించింది. తాతగారు గతించిన తరువాత ఆ గదివంక మాచినవారు ఎవ్వరూ లేరు. బాజులు చేత్తో తీసివేసాను. ఆ దేవుళ్ళు యిన్నాళ్ళబట్టి అశ్రద్ధగా చూసినందులకు కోపంతో మఖాలను ముడుచుకున్నట్లు మసగ మసగగా కనపడుతున్నారు. ఏదో కోరుకోవాలని మనసు కోరుతోంది. కాని ఏం కోరుకోవాలో తోచలేదు. ఆ ప్రయత్నంగా కళ్ళవెంబడి నీరు ప్రవహించడం మొదలుపెట్టింది. యింతలో టెలిగ్రామ్ బంట్రోతువచ్చి కేక వేసాడు. ఆదుర్దాగా వెళ్ళాను నాటకరంగానికి యింకొక సేవకుడు కలిగాడు. ఇప్పుడు నేనొక తండ్రిని సంతోషంతో ఆ మధ్యాహ్నం రైలుకె, నా పుత్రుణ్ణి చూడటానికి బయలుదేరి వెళ్ళాను.

* * *

కాలం మారుకువస్తోంది నాకు సినిమాలలో నటించాలనే వుబలాటంకూడ అధికమవుతూ వస్తోంది అయినప్పటికి, నాటకరంగాన్ని వదలి సినిమారంగానికి వెళ్ళి దెబ్బతిన్న పెద్ద పెద్ద నటకులను తలుచుకొనేటప్పటికి కొద్దిగా భయంకూడా కలుగుతూవుండేది అదేకాకుండా, చేతులారా పెంచి పెద్దచేసిన నా నాటకం కంపెనీని వదలి వెళ్ళలేక పోయేనాణ్ణి అట్లాగే నాటకాలు ఆడుతున్నాను. మా కంపెనీతోపాటు మా గుర్రవాడుకూడ పెద్దవాడు అవుతున్నాడు. నాతో పాటు రెండు మూడు నాటకాలలో వాడకూడ వేషాలు వేసాడు ఎంతోమంది నటీనటులు వస్తున్నారు, పోతున్నారు చివరకు నడువుకున్న స్త్రీలకూడ ఈ రంగంమీదకు తీసుకురావాలన్న ఆశయాన్నికూడ నెరవేర్చుకున్నాము.

మావాడు కాలేజీ చదువులలోకి వచ్చాడు. వాడూ వయస్సు మళ్ళినవంకలన మంచి వేషాలు కడుతున్నాడు మావాడు అప్పటిలో కంపెనీకి హీరో. అవిధంగా నాలో నాటకాలు ఆడాము మావాడు జీవితనిర్మాణం నాలక పతిన పడబోతున్నట్లు కనపడ్డాడు. నాటకరంగంలోని నవకళ కత్తిమీద సాములాంటిది పతిమెట్టానికి ఎన్ని అవకాశాలుంటాయో, అభివృద్ధి నొందడానికికూడ అని అవకాశాలూ వుంటాయి అభివృద్ధికి అడ్డుకుంది కాలుజారుతూ, బాగు పైకిరాలేనంతగా పతనమవుతాడు. ప్రపంచం చేత పరిహాసింపబడతాడు. అదేవిధంగా మావాడు పతనోన్ముఖానికి జారుతీసున్నట్లు అనుమానంకలిగింది. విషయజ్ఞానాన్ని, వేరుగానే వుండేగా నిర్మూలించడం మంచిదనిపించింది. వటనే వాణిని నాటకం కంపెనీలోంచి బహిష్కరించాను నాకు అవిషయంమీద చాల బాధపడ్డాడు అప్పటికి కాని తప్పలేదు ఒక తండ్రిగా నా బాధ్యత నిర్వహించవలసిన అవసరం కలిగింది.

ఆనాటి రాత్రి రిహార్సల్సు అయిన తరువాత యింటికి వచ్చాను బహుశా రాత్రి పది అయివుంటుంది అలవాటుప్రకారం ఫోటోలవంక గూచాను నర్గిస్ ఫోటో కనపడలేదు ఈ అనుకొని అంతర్మథనపడుతూ అనుకొని మా ఆవిడను అడిగితే తనకు తెలియదంది తన ఫోటోను గదిలో వుంచకుండా ఈ తారామణుల ఫోటోలను ఎంగుకూ పనికిరావు బాబూపుకేళులు. ఆలోచించి అది ప్రకృతి ధర్మమని సమాధాన పరుచుకునే వాణ్ణి

నాలాంటి దేవతారాధన, మా నాన్నగారికి నచ్చేదికాదు ఇప్పుడు మా నాన్నగారు రిటైరు అయ్యారు నేనూ నాటకరంగంమీద భాగ డబ్బు గణిస్తున్నాను గెజెటెడు ఆఫీసరుగా రిటైరుఅయిన మా నాన్నగారికి, తెలుపుత్రుడు నాటకాలవాడు అనటం సుతరాంగా యిష్టంలేదు. నాకు సిగ్గుకలగాలని, అందరిముందు నన్ను ఆక్షేపిస్తూండేవారు కనీసం మానమర్యాదలు వున్న కనిలో యింటికుపూర్వం రాధాకృష్ణులు, రతీమన్మథులు వున్న ఫోటోలు తీసివేసి, ఆదర్శపురుషులైన రామకృష్ణ, వివేకానంద, అరవింద, రమణ మహర్షి, వగైరాల ఫోటోలను రకరకాల కొద్దీ యింకా యింకా చూడాలని ఎలా కోరుతామో, అలాగే ఒకసారి ఆరంగంలోకి కాలుపెట్టేసరికి యింకా యింకా అల్లుకుపోవాలని వుబలాటం కలుగుతుంది. దానిమీదట, చివరకు నా భార్యకుకూడ యిష్టం లేకపోయినా, ఆరంగాన్ని వదలలేక పోయాను.

పూర్వంమందిరి భజన కీర్తనలకు వృతిగా మృదంగం, హార్మోనియం పోయి, నాటకం పాటలకు తాళంగా తబలా, క్లారినట్, నీన రావడంతో, కొంతసందడి ప్రారంభమయింది. ఈ వాతావరణంనుంచి కొంతకాలం దూరంగా వుందామని, గుంటూరులో వ్యాపారంచేస్తూ సుఖంగా కాలక్షేపం చేస్తున్న అల్లుడుదగ్గరకు వెళ్ళారు మా నాన్నగారు.

ఈ యింటిని 'సనేమిరా' వదలివెళ్ళనని పట్టుదలతో ఈ వూరిలోనే వుద్యోగంచేసి, ఈ వూరిలోనే రిటైరు అయిన మా నాన్నగారికి కష్టంగలిగినా, పరాయి వూరు పంపానే అని చాల బాధపడ్డాను ఏమిటో నా మనస్సు కలవరపడి, ఏదో కోరుతున్నటు అనిపించింది నిశ్శబ్దంగా, బాజు పరువులమీద ఆయా దేవుళ్ళు నిద్రపోతున్నటనిపించింది. తాతగారు గతించిన తరువాత ఆ గదివంక మాచినవారు ఎవ్వరూ లేరు. బాజులు చేత్తో తీసివేసాను. ఆ దేవుళ్ళు యిన్నాళ్ళబట్టి అశ్రద్ధగా చూసినందులకు కోపంతో మఖాలను ముడుచుకున్నట్లు మసగ మసగగా కనపడుతున్నారు. ఏదో కోరుకోవాలని మనసు కోరుతోంది. కాని ఏం కోరుకోవాలో తోచలేదు. ఆ ప్రయత్నంగా కళ్ళవెంబడి నీరు ప్రవహించడం మొదలుపెట్టింది. యింతలో టెలిగ్రామ్ బంట్రోతువచ్చి కేక వేసాడు. ఆదుర్దాగా వెళ్ళాను నాటకరంగానికి యింకొక సేవకుడు కలిగాడు. ఇప్పుడు నేనొక తండ్రిని సంతోషంతో ఆ మధ్యాహ్నం రైలుకె, నా పుత్రుణ్ణి చూడటానికి బయలుదేరి వెళ్ళాను.

* * *

కాలం మారుకువస్తోంది నాకు సినిమాలలో నటించాలనే వుబలాటంకూడ అధికమవుతూ వస్తోంది అయినప్పటికి, నాటకరంగాన్ని వదలి సినిమారంగానికి వెళ్ళి దెబ్బతిన్న పెద్ద పెద్ద నటకులను తలుచుకొనేటప్పటికి కొద్దిగా భయంకూడా కలుగుతూవుండేది అదేకాకుండా, చేతులారా పెంచి పెద్దచేసిన నా నాటకం కంపెనీని వదలి వెళ్ళలేక పోయేనాణ్ణి అట్లాగే నాటకాలు ఆడుతున్నాము. మా కంపెనీతోపాటు మా గుర్రవాడుకూడ పెద్దవాడు అవుతున్నాడు. నాతో పాటు రెండు మూడు నాటకాలలో వాడకూడ వేషాలు వేసాడు ఎంతోమంది నటీనటులు వస్తున్నారు, పోతున్నారు చివరకు నడువుకున్న స్త్రీలకూడ ఈ రంగంమీదకు తీసుకురావాలన్న ఆశయాన్నికూడ నెరవేర్చుకున్నాము.

మావాడు కాలేజీ చదువులలోకి వచ్చాడు. వాడూ వయస్సు మళ్ళినవంకలన మంచి వేషాలు కడుతున్నాడు మావాడు అప్పటిలో కంపెనీకి హీరో. అవిధంగా నాలో నాటకాలు ఆడాము మావాడు జీవితనిర్మాణం నాలక పతిన పడబోతున్నట్లు కనపడ్డాడు. నాటకరంగంలోని నవకళ కత్తిమీద సాములాంటిది పతిమెట్టానికి ఎన్ని అవకాశాలుంటాయో, అభివృద్ధి నొందడానికికూడ అని అవకాశాలూ వుంటాయి అభివృద్ధికి అడ్డుకుంది కాలుజారుతూ, బాగు పైకిరాలేనంతగా పతనమవుతాడు. ప్రపంచం చేత పరిహాసింపబడతాడు. అదేవిధంగా మావాడు పతనోన్ముఖానికి జారుతీసున్నట్లు అనుమానంకలిగింది. విషయజ్ఞానాన్ని, వేరుగానే వుండేగా నిర్మూలించడం మంచిదనిపించింది. వటనే వాణిని నాటకం కంపెనీలోంచి బహిష్కరించాను నాకు అవిషయంమీద చాల బాధపడ్డాడు అప్పటికి కాని తప్పలేదు ఒక తండ్రిగా నా బాధ్యత నిర్వహించవలసిన అవసరం కలిగింది.

ఆనాటి రాత్రి రిహార్సల్సు అయిన తరువాత యింటికి వచ్చాను బహుశా రాత్రి పది అయివుంటుంది అలవాటుప్రకారం ఫోటోలవంక గూచాను నర్గిస్ ఫోటో కనపడలేదు ఈ అనుకొని అంతర్మథనపడుతూ అనుకొని మా ఆవిడను అడిగితే తనకు తెలియదంది తన ఫోటోను గదిలో వుంచకుండా ఈ తారామణుల ఫోటోలను

[illegible] మా నాన్నగారికి కొంతమంది [illegible] కాలేజీలో—పాండురంగడు, వంకటేశ్వరస్వామి అనివారి దైవారాధనను సూచిస్తున్నాయి తరువాత నా హృదయంలో చూడు— రామకృష్ణుడు, వివేకానందుడు—నేనూ మా నాన్నగారు ఈ మార్పులలో ఘర్షణపడ్డ వారమే— నీకాలం మారుకో— ఎవరు వాళ్ళు అ! కురిడ్ నరయిరాలు. ఎక్కడి మహాత్ములు, ఎక్కడి మా గురువులు మానవులు. ఒకొక్కకాలంలో ఒకొక్కక్లు ఒక్కొక్కక్లక్షి ఈ గౌరవస్తువులు అవుతాయి ఇది వారివారి ప్రకృతులను బట్టి మారుతూ వుంటుంది కాలంతోపాటు తాళం వేస్తుంది. ఏకుమారుడి నాకూ లోనికి వచ్చేసరికి, నన్ను [illegible] ఆరాధించేగోలు వచ్చాయి నువ్వు హర్షించలేకపోయావు — నీకు జ్ఞాపకం వుందా?—నువ్వు [illegible] పోటోను ఫోస్టులో తెప్పించాని కోట్టాను. నువ్వు ఒకరోజు [illegible] పడలేదు. అట్లా నీవు గీకుమారుడి [illegible] కొంద రపడ్డావు —[illegible] నువ్వు సూచించే ఆర్టుగాలరీ [illegible] కూడ నీకు [illegible] నువ్వు [illegible] నువ్వు." అని అన్నారు [illegible] తో.

నా తిప్పను గుర్తించుకున్నాను 'ఆర్టుగాలరీ'— కాలంలోని మార్పు ఎంత చక్కగా సూచిస్తోంది తొంగిచూడినంతులకు చాల పశ్చాత్తాపపడ్డాను. నానాటికి దిగజారిపోతున్న మానవ సంస్కృతిని చూచి జాలిపడ్డాను. దానిని పునరుద్ధరించే బాధ్యత మనపైనున్నదనిపించింది. ఈ కర్తవ్యత బాధ్యతను మా నాకికప్పగించామనుకున్నాను. కాని మా వాడు ఏడ్చి? చకచకా మావాడిగదిలోకి వెళ్లి అనన్న ప్రతిమల ముంగు నిలబడ్డాను. నాకుమారుని అలింగనంలో వున్నట్లనిపించింది

ఏ రోజుకోసం [illegible] యింకా [illegible] బుట్టలోనే వుంది. తీసి చూచాను. మనలోని పతివంజ్ఞి [illegible] ఎప్పటి ఋషి సంప్రదాయాలతో నలబడ్డ భారతదేశం, ఏమైంది? జవాబు లభించలేదు.!

కిటికీలోంచి జవాబు చేమిస్తూ వున్నట్లు సూర్యకిరణాలు [illegible] చూడటం ప్రారంభించాయి నా గదిలో [illegible] అని కేక వినపడింది చకచకా కళ్లు తుడుచుకొని గదిముమ్మందగ్గరకు వెళ్ళాను.

తల్లి మృతశరీరంమీద మావాడు పడి ఏడుస్తున్నాడు.

STILL THE Stylemaster

STUDEBAKER

CHAMPION



ఇంజనరింగులోను, స్టయిలింగ్ లోను ప్రత్యక్షముగా ప్రాధాన్యత వహించిన మార్పులతో తయారుచేయబడిన స్టూడిబేకర్ చాంపియన్‌వల్ల అపూర్వమైన ప్రయాణ సౌఖ్యము. అతితక్కువఖర్చులతో పనిచేయుట అబ్బును

* సీట్లు ఉల్లాసము కలిగించును
* ఎత్తు తక్కువ దాటి ఆకారము
* హెచ్చింపబడిన గ్లాస్ ఏరియా-శ్రేష్ఠతరమైన దృష్టి
* ఇండిపెండెంట్ ఫ్రంట్ సస్పెన్షన్



HM HINDUSTAN MOTORS LTD.

అధికారము పొందిన డీలర్లు:

మదరాసు: లక్ష్మీ ప్రసాద్ అండ్ సన్స్, లిమిటెడ్, మౌంట్ రోడ్డు.
బెంగుళూరు: శాంతిరాం మోటార్సు, 2-బి, 2-ఎం, సౌత్ పెరేడ్.
తిరువేంద్రం: మారికార్ (మోటార్సు) లిమిటెడ్.
సికింద్రాబాద్: రిలయన్సు ఆటోమొబైల్స్, కింగ్స్‌వే

కేసరి త్రిరత్నాలు

★ ★ ★

లోధ్ర

గర్భాశయ రోగ నివారిణి

స్త్రీల వ్యాధు లన్నింటికి, హిస్టీరియా, కీళ్ళ నొప్పులు, నిద్ర లేమి, అజీర్ణం, మలబద్ధకం, దగ్గు, ఉబ్బసం, తలనొప్పి, నడుంనొప్పి మున్నగువాటికి శ్రీరామ రక్ష

★

అమృత

రక్తాన్ని పరిశుభ్ర పరచగల దివ్యౌషధం

పాండువ్యాధి, అజీర్తి, మలబద్ధకం, బ్రెయిన్-ఫాగ్, అశక్తత, చెమట, జ్ఞాపక శక్తి మీనెత, మందబుద్ధి ఒర్మరోగాలకు ఇష్టేకుదురుతుంది.

★

అర్క

జ్వరరోగ నివారిణి

ఇన్ఫ్లుయెంజా, టైఫాయిడ్ మలేరియా మున్నగు అన్ని రకముల జ్వరములకు దివ్యౌషధం. స్ప్లీన్, లివర్ వ్యాధులకు కూడా శ్రీరామ రక్ష

★ ★ ★

కేటలాగు కొరకు వ్రాయండి

కేసరి కుటీరం లిమిటెడ్

రాయపేట : మద్రాసు 14.

ఓంపోసా

శీఘ్ర రక్తమును పుష్టిని పుష్టమగు యౌవనమును నిచ్చు

టానిక్

అన్నిమందుల [illegible]